## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

చందుర్తి ,నవంబర్ 21: శాసనసభ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఎస్పీ అఖిల్ మహాజన్ పరిశీలించారు. మండలంలోని నర్సింగాపూర్, ఆశిరెడ్డిపల్లి, జోగాపూర్, మల్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిసర ప్రాంతాలను పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడ డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ కిరణ్‌కుమార్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

REAL ESTATE

★ రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. యాదగిరిగుట్టలో లగ్జరీ సూట్ ప్లాట్స్ కేవలం 26 లక్షలకే లాంచింగ్ ఆఫర్లో కలవు. సంప్ర|| సెల్: 9381128358
NTK-316682

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.




# జమ్మికుంట వ్యాపారులపై 'ఐటీ' దాడులు

- జమ్మికుంట, సంగారెడ్డి జిల్లా జోగిపేట కాటన్ మిల్లుల్లో సోదాలు
- వ్యాపార భాగస్వాముల ఇండ్లల్లో ఏకకాలంలో తనిఖీలు
- రంగంలో దిగిన నాలుగు బృందాలు.. తెల్లవారుజాము నుంచి సోదాలు
- కరీంనగర్, సంగారెడ్డి జిల్లాల్లో కలకలం


ఐటీ అధికారులు తనిఖీలు చేస్తున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని ఆదిత్య కాటన్ మిల్లు

జమ్మికుంట, నవంబర్ 21 : వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌లుగా మారిన కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యాపారులపై ఇన్‌కమ్ ట్యాక్స్(ఐటీ)అధికారుల దాడులు జరుగుతున్నాయి. జిల్లాలోని జమ్మికుంట, సంగారెడ్డి జిల్లాలోని జోగిపేట కాటన్ మిల్లుల్లో మంగళవారం తెల్లవారుజాము నుంచే అధికారులు తనిఖీలు చేపట్టినట్లు తెలిసింది. అంతేకాకుండా మిల్లులకు సంబంధించిన భాగస్వాములైన ముక్కా శివకుమార్, ముక్కా నారాయణ ఇళ్లల్లోనూ సోదాలు చేస్తున్నారు. మరి కొందరు భాగస్వాములను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఐటీ అధికారుల దాడుల్లో స్థిరాస్తులు, బినామీ పేర్ల మీద జమలు, పొంతనలేని ఆర్థిక లావాదేవీలు, నగదును గుర్తించినట్లు ప్రచారం సాగుతోంది. గత ఆర్నెళ్లుగా సదరు వ్యాపారులు ఎక్కువ మొత్తంలో నగదు డ్రా చేసి లావాదేవీలు నిర్వహించినందుకేనని.. గతంలో ఓ పార్టీకి చెందిన నేతకు కోట్లాది రూపాయలు సమకూర్చారనే ఆరోపణల నేపథ్యంలో దాడులు జరుగుతున్నాయని తెలుస్తోంది. వ్యాపార భాగస్వాముల్లో ఒకరు 'ఐటీ'కి ఫిర్యాదు చేసినందుకు తనిఖీలు సాగుతున్నాయని సర్వత్రా చర్చ జరుగుతోంది. ఏది ఏమైనా జమ్మికుంటలో వ్యాపారులపై జరుగుతున్న ఐటీ దాడులు కరీంనగర్, సంగారెడ్డి జిల్లాలో కలకలం రేపుతోంది. కేంద్ర బలగాలకు చెందిన సిబ్బంది సహాయంతో మంగళవారం తెల్లవారుజామున నాలుగు వాహనాల్లో.. 10మందికి పైగా ఐటీ అధికారులు, సిబ్బంది జమ్మికుంటకు వచ్చినట్లు తెలిసింది. ఉదయం 6గంటల తర్వాత ఆదిత్య కాటన్ మిల్లు భాగస్వాములైన ముక్కా శివకుమార్, ముక్కా నారాయణ ఇళ్లలోకి, ఆదిత్య కాటన్ మిల్లులోకి ప్రవేశించారు. ఇంట్లో ఉన్న వ్యక్తుల, మిల్లులోని సిబ్బంది వద్ద ఉన్న సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. డోర్లు, మిల్లు గేట్‌లను మూసేశారు. కేంద్ర బలగాల సిబ్బందిని గేట్ల ముందు బందోబస్తును ఏర్పాటు చేయించి, అధికారులు సోదాలు చేస్తున్నారు. ఇదే సమయంలో సంగారెడ్డి జిల్లాలోని జోగిపేట మిల్లులో కూడా తనిఖీలు చేపట్టారు. భాగస్వామి బచ్చు భాస్కర్(ఇతడిపై కూడా గతంలో రెండు రోజుల పాటూ ఐటీ దాడులు జరిగాయి), తదితరుల వ్యాపార లావాదేవీలపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. కాటన్ మిల్లుల్లో కొనుగోళ్లకు వచ్చిన సీసీఐ, మార్కెట్ అధికారులు, సిబ్బంది, రైతులను కూడా మిల్లుల నుంచి బయటకు పోనివ్వలేదు. ఫోన్లు తీసుకున్నారు. మిల్లు యజమానులతో సంబంధం లేదనే విషయాలు ధృవీకరించుకున్న తర్వాతే ఫోన్లు ఇచ్చారు. అధికారులను, సిబ్బందిని బయటకు పంపించినట్లు సమాచారం. మీడియాను సైతం లోనికి అనుమతించలేదు. ఇక, ఐటీ అధికారులు శివకుమార్ కొడుకు-కోడలు ఇంట్లోనే దవాఖాన నిర్వహిస్తున్నాడు. వారి రికార్డులు పరిశీలించారు. ప్రశ్నించి, విడిచిపెట్టారు. ప్రస్తుతం శివకుమార్‌ను మిల్లులో, నారాయణను అతడి నివాసంలోనే ఉంచి తనిఖీలు చేస్తున్నారు. అయితే తనిఖీలకు వచ్చింది ఐటీ అధికారులేనా..? గతంలో సీసీఐ కుంభకోణాలపై విచారణకు వచ్చిన సీబీఐ అధికారులా..? తెలియడం లేదు. వ్యాపార వర్గాలు మాత్రం ఐటీ అధికారులేనని చెబుతున్నాయి. ఇక.. ఐటీ అధికారులు దాడులు చేస్తున్నారనే సమాచారం పట్టణంలో దావానంలా వ్యాపించడంతో ఒక్కసారిగా వ్యాపార, వాణిజ్య వర్గాలు ఉలిక్కిపడ్డాయి. రికార్డులు మాయం చేసి.. మిల్లులు, ఇళ్లకు, తాళాలు వేసి పరారయ్యారు. ఆయా మిల్లుల్లో ఐటీ అధికారుల తనిఖీలు ఇంకా కొనసాగుతున్నాయి.

## ఉద్యమ ద్రోహి..శ్రీధర్‌బాబు

- పోరాడిన యువకులపై కేసులు పెట్టించిన్రు
- నియంత పాలనను అంతమొందించాలి
- బీసీ బిడ్డ పుట్ట మధూకర్‌కు పట్టంగట్టాలి
- ఓయూ జేఏసీ అధ్యక్షుడు, న్యాయవాది గడ్డం శ్రీరామ్

మంథని, నవంబర్ 21: మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు తెలంగాణ ఉద్యమ ద్రోహి అని ఓయూ జేఏసీ అధ్యక్షుడు, న్యాయవాది గడ్డం శ్రీరామ్ తీవ్రస్థాయిలో విరుచుపడ్డారు. ఆయనపై నమోదైన ఓ కేసు కోసం మంగళవారం మంథని కోర్టుకు వచ్చిన అక్కడే విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడ్డ సమయంలో మంత్రిగా ఉన్న శ్రీధర్‌బాబు ఉద్యమాన్ని అణిచి వేసే ప్రయత్నాలు చేశారన్నారు. ఎంతో మంది విద్యార్థులు, యువకులపై అనేక కేసులు పెట్టించారని మండిపడ్డారు. ఏపీ ఆఖరి సీఎం కిరణ్ కుమార్‌రెడ్డికి శ్రీధర్‌బాబు అత్యంత సన్నిహితుడిగా ఉంటూ ఉద్యమాన్ని అణచివేశారని ఆక్షేపించారు. ఆయన 2013లో పెట్టిన అక్రమ కేసుతో తాను కూడా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నానన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని కరీంనగర్‌లో జిల్లాలో ముందుకు తీసుకెళ్తున్నపై తనపై శ్రీధర్‌బాబు కక్షకట్టి కేసుల పాలుచేశారన్నారు. ఇందు కోసం కొత్తగా పెళ్లైన తనకు రవీందర్‌రాజ్ తో ఫోన్ చేయించి బయటికి రప్పించుకొని కారులో ఎత్తుకెళ్లి గోదావరిఖని టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో పెట్టారన్నారు. అక్రమ కేసును నాపై బనాయించి పోలీస్‌స్టేషన్‌లో చెట్టుకు కట్టేసి రోకలి బడ్డతో కొట్టడంతో పాటు గోర్ల తీస్తూ నా నా ఇబ్బందులు పెడుతూ నరకాన్ని చూపించారన్నారు. ఒక దశలో నన్ను ఎన్‌కౌంటర్ కూడా చేయాలనే ఆలోచనకు కూడా వచ్చానన్నారు. ఓయూ విద్యార్థులు తిరగబడడంతో వెనక్కి తగ్గారన్నారు. స్టేషన్ బెయిల్‌పై బయటికి రావాల్సిన నన్ను 40 రోజులు జైలులో ఉంచారన్నారు. నాలాగా ఎంతో మంది యువకులు, విద్యార్థులు శ్రీధర్‌బాబు పెట్టిన కేసులు ఇంకా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మంథని నియోజకవర్గ ప్రజలంతా ఏకమై ఏండ్ల తరబడి అధికారంలో ఉన్న నిరంకుశ పాలనకు చరమ గీతం పాడి బహుజన బిడ్డ పుట్ట మధూకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ఆయన కోరారు.


మంథని కోర్టు ఆవరణలో మాట్లాడుతున్న గడ్డం శ్రీరామ్

# అభివృద్ధికి ఆకర్షితులై

- బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు
- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి కేటీఆర్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ నరసింహారావు

ఎల్లారెడ్డిపేట/ సిరిసిల్ల/ముస్తాబాద్, నవంబర్ 21: ముస్తాబాద్‌లో మంత్రి కేటీఆర్ రోడ్‌షోలో పలువురు నాయకులు బీఆర్‌ఎస్‌లోచేరారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ సిరిగిరి రమేశ్‌కు మంత్రి కేటీఆర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, ఎల్లారెడ్డిపేట మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండాడి వెంకట్‌రెడ్డి, బీజేపీ నాయకులు చీకోడు సర్పంచ్ చర్లపల్లి రజిత, సుధాకర్‌రెడ్డి, ఎల్లారెడ్డిపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు మనుక నాగరాజు, గౌస్, రాజేందర్ బీఆర్‌ఎస్‌లో చేరగా మంత్రి కేటీఆర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

### గులాబీ గూటికి కనగర్తి గ్రామస్తులు

కోనరావుపేట, నవంబర్ 21: వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో కనగర్తికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు గులాబీ గూటికి చేరారు. బీజేపీ కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు అండెం ఎల్లారెడ్డి, యాదవ, శాలివాహన, అంబేద్కర్, రజక సంఘాలకు చెందిన 70మంది సభ్యులు బీఆర్‌ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ నరసింహారావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఇక్కడ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, నేతలు ఉన్నారు.

### అంబేద్కర్ సంఘం నాయకులు..

చందుర్తి, నవంబర్ 21: రామరావుపల్లికి చెందిన అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు లింగంపల్లి పోశయ్య తన అనుచరులు 50 మందితో కలిసి చల్మెడ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఇక్కడ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, సర్పంచ్ కమలాకర్‌రావు, ఉపసర్పంచ్ అడ్డగట్ల లావణ్య గ్రామాధ్యక్షుడు సంజీవ్, సంఘ సభ్యులు అనిల్, లింగయ్య, బాబాయి, దేవయ్య, స్వామి, కొండయ్య తదితరులు ఉన్నారు.


కోనరావుపేట: చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో చేరిన కనగర్తి గ్రామస్తులు